క్లుప్తంగా

వెంకటగిరి రాజాలను కలిసిన మస్తాన్‌యాదవ్


రాజాను కలిసిన బీసీ నేతలు మస్తాన్‌యాదవ్

వెంకటగిరి(సైదాపురం): పట్టణంలోని వెంకటగిరి ప్యాలస్‌లో గురువారం రాజాల వారసుడు సర్వజ్ఞకుమార యాచేంద్రను బీసీ నేత డాక్టర్ బొల్లిగర్ల మస్తాన్‌యాదవ్ కలిశారు. వైఎస్సార్‌సీపీ వెంకటగిరి అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి విజయానికి కృషి చేద్దామని కోరారు. నియోజకవర్గంలోని బీసీలంతా ఏకమై వైఎస్సార్‌సీపీ విజయానికి శ్రీకారం చుటుతామని మస్తాన్‌యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ ఢిల్లీబాబు, ఆవుల వెంకటేశ్వర్లు, కలపాటి శ్రీనివాసులుయాదవ్, ఆవుల గిరియాదవ్, పాెంకోట సర్పంచ్ వేణుగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు

తహసీల్దార్ బదిలీ

చిల్లకూరు : స్థానిక తహసీల్దార్ శ్రీనివాసులు గూడూరు సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల విధులకు బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులిచ్చారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మీదేవిని చిల్లకూరు తహసీల్దార్‌గా బదిలీ చేశారు. ఆమె గురువారం బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం ఆమె వీఆర్వోలతో సమీక్షించారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు భూములకు సంబంధించిన పనులను నిలిపేయాలని ఆదేశించారు.

ప్రతి ఒక్కరికీ వంద రోజుల పని కల్పించాలి

వాకాడు : ఉపాధి కూలీలు ప్రతి ఒక్కరికీ వంద రోజుల పని కల్పించాలని జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ (పీడీ) శ్రీనివాసప్రసాద్ ఆదేశించారు. ఆయన గురువారం వాకాడులో ఉపాధి పనులను పరిశీలించారు. కూలీలతో మాట్లాడి ఇప్పటి వరకు ఎన్ని రోజులు పనులు కల్పించారని ఆరా తీశారు. లక్ష్యం కన్నా తక్కువ ఉండడంతో ఫీల్డ్ అసిస్టెంట్ వసంతమ్మపై మండి పడ్డారు. అలసత్వం వహిస్తే విధుల నుంచి తొలగిస్తామని హెచ్చరించారు. మండలంలో 4,207 జాబ్ కార్డులు ఉన్నాయని, అందరికీ వంద రోజులు పని దినాలు కల్పించాలని సూచించారు. ఏపీఓ విజయమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

తాగునీటి ఎద్దడిపై సర్వసభ్య సమావేశం

తడ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొలవి రఘు ఆధ్వర్యంలో 11వ సర్వసభ్య సమావేశం గురువారం నిర్వహించారు. ఎంపీడీఓ అమోసుబాబు మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జెడ్పీటీసీ సభ్యురాలు కె. ఇందుమతి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మణెమ్మ మృతిపై విచారణ

నాయుడుపేటటౌన్: తుమ్మూరులో పోతురాజు మణెమ్మ అస్వస్థతకు గురై మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ విషయమై జిల్లా వైద్యశాఖ అధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ వైద్యులు సుబ్బారావు తుమ్మూరుకు వెళ్లి మణెమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. మణెమ్మ వడదెబ్బకు గురై మృతిచెందినట్లుగా చికిత్స అందించిన ప్రైవేటు వైద్యులు తెలిపినట్లు బాధిత కుటుంబసభ్యులు ప్రభుత్వ వైద్యులకు తెలిపారు. జిల్లా వైద్యాధికారులకు నివేదిక అందించనున్నట్లు ప్రభుత్వ వైద్యులు తెలిపారు.

విద్యార్థినికి నగదు ప్రోత్సాహక బహుమతి

గూడూరు రూరల్ : గూడూరు పట్టణానికి చెందిన ఊసా సాయిశ్రీ ఇంటర్ ఫలితాల్లో 470 మార్కులకు గాను 466 మార్కులు సాధించి జిల్లాలో ప్రథమ స్థానం, స్టేట్‌లో ద్వితీయ స్థానంలో నిలిచిందని బలిజ మహిళా సంక్షేమ సంఘం కన్వీనర్ సారంగం సులక్ష్మి తెలిపారు. ఈమేరకు గురువారం సులక్ష్మి నివాసంలో అభినందన సభను ఏర్పాటు చేసి రూ.5 వేల నగదు ప్రోత్సాహకంతోపాటు మొక్క అందజేశారు. ఆ సంఘం ప్రతినిధులు రఘుతు పద్మజ, రాజా శిల్పి, లక్ష్మీ శ్రావణి, కీర్తి, రాధమ్మ, రామిశెట్టి సాయి, ఉషా తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక


కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయిస్తున్న వేణుగోపాల్‌రెడ్డి

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని శ్రీవిష్ణుసాయి కల్యాణ మండపంలో గురువారం ఎల్‌ఐసీ ఏజెంట్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన జోనల్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రెడ్డి నూతన కమిటీతో ప్రమాణ స్వీకారం చేయించారు. అధ్యక్షుడిగా కె.దశయ్య, కార్యదర్శిగా ఎస్‌కె.అబ్దుల్ రషీద్, కోశాధికారిగా ఆర్.రవిచంద్రరెడ్డి ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు మునిగిరీష్, ఎం.శ్రీనివాసులు, శ్రీధర్‌రెడ్డి, మల్లికార్జున, బాబురావు, రూపేష్ రెడ్డి, హనుమంతరావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్ల స్వీకరణ ప్రారంభం


పోలేరమ్మ విరూప మండపం వద్ద పూజలు చేస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి


ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

- గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఆర్వో
- 25వ తేదీ వరకు నామినేషన్లు

వెంకటగిరి రూరల్ : సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించనున్నట్లు జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్ర తెలిపారు. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆయన గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మే 13న సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయన్నారు. 25వ తేదీ వరకు ఉదయం 11 నుంచి 3 గంటల వరకు ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయవచ్చని తెలిపారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఫారం–2బి, ఎంపీ అభ్యర్థి ఫారం–2ఏ ఉపయోగించాలని సూచించారు. 26న నామినేషన్ల పరిశీలన, 29న నామినేషన్ల ఉపసంహరణ ఉంటాయని పేర్కొన్నారు. ఆర్వో కార్యాలయం నుంచి 100 మీటర్ల దూరంలోనే వాహనాలు నిలిపేయాలని, నామినేషన్ వేసేందుకు ఐదుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తామన్నారు. నామినేషన్ దాఖలు చేసినప్పటి నుంచి అభ్యర్థుల ఖర్చుల వివరాలు నమోదు చేస్తామన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థికి రూ.40 లక్షలు, ఎంపీ అభ్యర్థికి రూ.90 లక్షల వరకు పరిమితి ఉందన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో 299 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. వాటిలో 58 సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించినట్టు తెలిపారు. తహసీల్దార్ సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.


ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేస్తున్న ఆర్వో ధ్యానచంద్ర

మొదటి నామినేషన్ దాఖలు

– ఆర్వోకు నామినేషన్ పత్రాలు అందజేసిన నేదురుమల్లి రాజ్యలక్ష్మి

వెంకటగిరి(సైదాపురం) : వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమర్‌రెడ్డి తరపున ఆయన తల్లి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. ఆమె నాయకులతో కలిసి వెంకటగిరి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రానికి చేరుకున్నారు. నామినేషన్ పత్రాలను జాయింట్ కలెక్టర్, రిటర్నింగ్ అధికారి ధ్యానచంద్రకు అందజేశారు. అంతకుముందు ఆమె పట్టణంలోని 12వ వార్డు మల్లమ్మగుడి సమీపంలో ఉన్న వెంకటగిరి గ్రామశక్తి పోలేరమ్మతల్లి విరూప మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. ఆమె మాట్లాడుతూ తన కుమారుడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తరపున మొదటి నామినేషన్ దాఖలు చేసినట్టు పేర్కొన్నారు. నేదురుమల్లి గౌతమ్‌కుమార్‌రెడ్డి, కృష్ణారెడ్డి, న్యాయవాది ఎల్.కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


నోటిఫికేషన్‌ను విడుదల చేస్తున్న రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్

సూళ్లూరుపేటలో కిలివేటి నామినేషన్

సూళ్లూరుపేట రూరల్: సూళ్లూరుపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య మొదటి సెట్ నామినేషన్ పత్రాలను గురువారం దాఖలు చేశారు. రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకుని ఎన్నికల ఆర్వో చంద్రమునికి నామినేషన్ పత్రాలను అందజేశారు. డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఎంపీపీ అల్లూరు అనీల్‌కుమార్‌రెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి, కట్ట సుధాకర్‌రెడ్డి, జెట్టి వేణుయాదవ్, కిషోర్‌యాదవ్ ఉన్నారు. తొలిరోజు ఒక్క నామినేషన్ దాఖలైందని ఆర్వో తెలిపారు.

వైఎస్సార్‌సీపీకే ప్రజల అండదండలు

నాయుడుపేటటౌన్: ప్రజల అండదండలు వైఎస్సార్‌కాంగ్రెస్ పార్టీకే మెండుగా ఉన్నాయని తమ నేత జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిని చేసుకుంటే అన్ని వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని సూళ్లూరుపేట వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య అన్నారు. స్థానిక పిచ్చిరెడ్డితోపు వీధిలోని విజయగణపతి ఆలయం వద్ద ఎమ్మెల్యే పార్టీ నేతలతో కలసి గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ చైర్మన్ బైనా మల్లికార్జునరెడ్డి ఎమ్మెల్యేకు పూర్ణకుంభం స్వాగతం పలికారు. సంజీవయ్య హ్యాట్రిక్ విజయం సాధించాలని వేదపండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కట్టా సుధాకర్‌రెడ్డి, ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, కలికి మాధవరెడ్డి, ఒట్టురు కిషోర్‌యాదవ్ ఎమ్మెల్యేకు శాలువలు కప్పి సత్కరించారు. అనంతరం కిలివేటి గ్రామదేవత పోలేరమ్మ ఆలయంలో పూజలు చేసి సూళ్లూరుపేటలో మొదటి సెట్ నామినేషన్ వేసేందుకు నాయకులతో కలిసి తరలి వెళ్లారు. ఓజిలి మండల కన్వీనర్ పాదర్తి హరినాథ్ రెడ్డి, నేతలు కటకం జయరామయ్య, పగడాల శివ ప్రదీప్, అన్నమేటి చంద్రారెడ్డి, దార రవి, రత్నశ్రీ, జి. సిద్దయ్య, ఎస్‌సీఆర్, ఏ.బాబు, మున్సిపల్ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

గూడూరులో తొలిరోజు నామినేషన్లు నిల్

25 వరకు నామినేషన్ల స్వీకరణ

గూడూరు రూరల్ : సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా గూడూరు–120 అసెంబ్లీ నియోజకవర్గానికి ఫారం–1 నోటిఫికేషన్‌ను గురువారం ఆర్వో ఎం.కిరణ్‌కుమార్ విడుదల చేశారు. నామినేషన్లు స్వీకరించేందుకు సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాట్లు చేశారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చేపట్టారు. ఆర్వో మాట్లాడుతూ 25వ తేదీ వరకు అభ్యర్థుల నామినేషన్లు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అభ్యర్థులు కేంద్రానికి వచ్చి నామినేషన్లు సమర్పించవచ్చని తెలిపారు. అభ్యర్థితోపాటు నలుగురిని మాత్రమే లోనికి అనుమతిస్తామని, ర్యాలీలను 100 మీటర్ల దూరంముందే నిలిపేయాలని సూచించారు. ఒక అభ్యర్థి రెండు ప్రాంతాలకు మించి నామినేషన్లు దాఖలు చేయకూడదని పేర్కొన్నారు. నామినేషన్ కేంద్రం వద్ద హెల్ప్ డెస్క్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నూతన ఓటర్ల జాబితా ఈనెల 25వ తేదీ నుంచి అందుబాటులో ఉంటుందని తెలిపారు. తొలిరోజు గురువారం గూడూరు అసెంబ్లీ స్థానానికి అభ్యర్థులు ఎవరూ నామినేషన్ దాఖలు చేయలేదని రిటర్నింగ్ అధికారి కిరణ్‌కుమార్ తెలిపారు.

సేవకుడిలా పనిచేస్తా.. ఆదరించండి


చింతవరం నుంచి బైక్ ర్యాలీ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు, కార్యకర్తలు

- తీర ప్రాంత గ్రామాల్లో భారీ బైక్ ర్యాలీ
- మంచిని గుర్తించాలన్న మేరిగ మురళీధర్

చిల్లకూరు : ఎన్నికల్లో ఆదరించి గెలిపిస్తే సేవకుడిలా పనిచేస్తానని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన గురువారం చిల్లకూరు మండలంలో ప్రచారం చేశారు. ఇందులో భాగంగా చింతవరం చెన్నై మడుగ నుంచి సుమారు 25 కిలోమీటర్ల పొడవునా బైక్‌లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా తమ్మినపట్నంలోని కోదండరామస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గిరిజనులు, గుమ్మళ్లదిబ్బలోని మత్స్యకారుల కాపులతో మాట్లాడారు. సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. ఏరూరులో నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఆయన మాట్లాడుతూ అర్హతే ప్రామాణికంగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం పథకాలు అమలుచేసినట్టు తెలిపారు. చేసిన అభివృద్ధి, మంచిని గుర్తించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నిరంతరం అండగా ఉండి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతరం చింతవరం, పొన్నవోలు, మొగిలిగుంట కొత్త పాళెం, అల్లీపురం, చింతవరం కొత్తపాళెం గ్రామాల్లో ప్రచారం చేశారు. కార్యక్రమాల్లో ఏఎంసీ చైర్ పర్సన్ ఓడూరు యమునమ్మ, ఏఎంసీ మాజీ చైర్మన్ యరటపల్లి జానకిరామిరెడ్డి, వైస్ ఎంపీపీ వేమారెడ్డి కుమారస్వామిరెడ్డి, మండల కన్వీనర్ యద్దల మధుసూదన్‌రెడ్డి, నాయకులు బుర్లా విష్ణువర్ధన్‌రెడ్డి, మారంరెడ్డి అమరనాథ్‌రెడ్డి, యరటపల్లి చరణ్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు చంద్రారెడ్డి, ఓడూరు బాలక్రిష్ణారెడ్డి, సతుకుమాటి సుధీర్‌రెడ్డి, లింగారెడ్డి సునీల్‌రెడ్డి, కిరణ్‌కుమార్‌రెడ్డి, నారాయణ, దిలీప్‌రెడ్డి, సనత్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ప్రచారంలో ఓట్లు అభ్యర్థిస్తున్న మేరిగ మురళీధర్

ప్రలోభాలకు గురి కావొద్దు

గూడూరు రూరల్ : ఎన్నికల్లో ప్రలోభాలకు గురికాకుండా ఓటు హక్కును వినియోగించుకోవాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి సూచించారు. ఆయన గురువారం మేకనూరు, అయ్యవారిపాళెం, కాంద్ర గ్రామాల్లో ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో కొంతమంది తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తారని పేర్కొన్నారు. పలు రకాలుగా ప్రలోభాలకు గురికాకుండా ఉండాలన్నారు. ఎస్‌ఐ మనోజ్‌కుమార్ పాల్గొన్నారు.

ఎన్నికల నియమాలు పాటించాలి


మాట్లాడుతున్న సెక్టోరల్ అధికారి బీవీ కృష్ణయ్య

చిల్లకూరు : ఎన్నికల నియమాలను కచ్చితంగా పాటించాలని సెక్టోరల్ అధికారి బీవీ కృష్ణయ్య తెలిపారు. ఆయన గురువారం తహసీల్దార్ కార్యాలయంలో గురువారం బీఎల్వోలు, రూట్, క్లస్టర్ అధికారులతో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ అక్రమంగా నగదు, మద్యం, గిఫ్టులు రవాణా చేస్తున్నట్లు గుర్తిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనరాదన్నారు. ఎవరైనా ప్రచారాల్లో పాల్గొంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎంపీడీవో భానుమూర్తి, ఇరిగేషన్ ఏఈ మునిరత్నం, ఏఎస్‌వో బాషా పాల్గొన్నారు.

మొదలైన ఎన్నికల వేడి

- నామినేషన్ కేంద్రం వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు

వెంకటగిరి(సైదాపురం) : సార్వత్రిక ఎన్నికల నోటిఫికేషన్ గురువారం విడుదలైన నేపథ్యంలో వెంకటగిరిలో రాజకీయ వేడి మొదలైంది. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రిటర్నింగ్ అధికారి చాంబర్‌లో నామినేషన్ పత్రాలు స్వీకరిస్తున్నారు. అభ్యర్థులు నామినేషన్ పత్రాలు సిద్ధం చేసుకోవడంలో నిమగ్నమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నామినేషన్ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీసిటీ డీఎస్పీతో కలిసి స్థానిక సీఐ సంగమేశ్వరరావు పర్యవేక్షిస్తున్నారు. ఆర్వో కార్యాలయానికి 100 మీటర్ల దూరంలో చెక్‌పాయింట్లను ఏర్పాటు చేశారు. అలాగే కార్యాలయ ఆవరణలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.


నామినేషన్ స్వీకరణ కేంద్రం వద్ద పోలీసు బందోబస్తు

అగ్నిప్రమాదాలతో జాగ్రత్తగా ఉండాలి


ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

వెంకటగిరి రూరల్ : అగ్నిప్రమాదాలతో జాగ్రత్తగా ఉండాలని అగ్నిమాపకశాఖ అధికారి నారాయణ తెలిపారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక ఆర్టీసీ డిపో కార్యాలయంలో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు.

కోటలో..

కోట: అగ్ని ప్రమాదాలతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. వారు గురువారం శ్రీప్రగతి విద్యానికేతన్ విద్యార్థులకు అవగాహన కలిగించారు. గ్యాస్, విద్యుత్ ప్రమాదాలను ఎదుర్కోవడంపై జాగ్రత్తలు తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఓ హరీష్, సిద్ధిక్, చిరంజీవి, నాగరాజు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

రాపూరులో..

రాపూరు: అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని రాపూరు అగ్నిమాపక అధికారి కుప్పయ్య తెలిపారు. ఆయన గురువారం కరుణామయి పాఠశాలలో ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం శంకరయ్య, అగ్నిమాపక సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాయుడుపేటటౌన్‌లో.

నాయుడుపేటటౌన్: అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా గురువారం పట్టణంలోని గ్యాస్ గోడౌన్‌లు వద్ద అగ్నిప్రమాదాల నివారణ చర్యలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. అగ్నిమాపకశాఖ ఇన్‌చార్జ్ అధికారి డీవీ రమణయ్య సారథ్యంలో సిబ్బంది అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాక్‌డ్రిల్ చేసి అవగాహన కల్పిస్తూ కరపత్రాలను అందించారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ నేతల ప్రచారం

సూళ్లూరుపేట రూరల్: తీర ప్రాంతగ్రామాల్లో వైఎస్సార్‌సీపీ నేతలు గురువారం జోరుగా ప్రచారం చేశారు. కడపత్ర, పేర్నాడు గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటువేసి ఎంపీగా గురుమూర్తిని, ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్యలను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కడపత్ర గ్రామానికి చెందిన వల్లూరు చిరంజీవికి సంబంధించిన ఎనిమిది మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీటీసీ చిలుక అరుణమ్మ, నేతలు బాబురెడ్డి, జెట్టి వేణు, అల్లూరు రమేష్‌రెడ్డి, చిలక యుగంధర్, మోహన్‌రెడ్డి, గొంజి ఆనంద్, మునుస్వామి గజేంద్ర, గంగాధర్ పాల్గొన్నారు.

నాయుడుపేటలో..

నాయుడుపేటటౌన్: జగనన్న మళ్లీ సీఎం కావాలని, సూళ్లూరుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి విజయం సాధించాలని కోరుతూ వైఎస్సార్‌సీపీ నేతలు పట్టణంలోని పోలేరమ్మ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ వెంకట కృష్ణారెడ్డి జెసీఎస్ అర్బన్ కన్వీనర్ చదలవాడ కుమార్, నేతలు కామిరెడ్డి రాజారెడ్డి, బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, బాలకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, కౌన్సిలర్లు దార రవి, నాగార్జున, షేక్ షబ్బీర్, శాంతి, సరిత, షేక్ జరీనా, బాబు, రాహుల్ పార్టీ పాల్గొన్నారు.

11వ వార్డులో..

పట్టణంలో వైఎస్సార్‌సీపీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, పార్టీ నేత కామిరెడ్డి రాజారెడ్డి, కరపత్రాలను అందజేశారు. పట్టణంలోని 11వ వార్డు పరిధిలో కౌన్సిలర్ పాపాడి చంద్రారెడ్డి సారథ్యంలో నేతలు ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. 3 వార్డులో కౌన్సిలర్ చిందేటి విజయమ్మ, 7వ వార్డు పరిధిలో గంధవల్లి సిద్ధయ్య, సచివాలయ కన్వీనర్ నారాయణరెడ్డి ప్రచారం చేశారు. పార్టీ బీసీ నేత వెంకటేశ్వర్లు ప్రచారం చేశారు.

ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ ప్రచారం


పోలేరమ్మ ఆలయం వద్ద నేతల పూజలు

వెంకటగిరి రూరల్ : వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు వెంకటగిరి పట్టణంలో ప్రచార జోరును పెంచారు. 6వ వార్డులో కౌన్సిలర్ మాడా జానకిరామయ్య, 19వ వార్డు కౌన్సిలర్ వహిదా, 20వ వార్డులో జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, కౌన్సిలర్ కల్లు మల్లీశ్వరి గురువారం ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మైనార్టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి యస్దానిబాషా, కల్లు సతీష్, చంద్రశేఖర్, చింతగింజల పరమేశ్వరయ్య, కావ్య, హరి, వెంకటేష్, మల్లీశ్వరి, వెంకటరత్నం, రామయ్య, సచివాలయ కన్వీనర్ ప్రవీణ్, సయ్యద్ అబుబాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగనన్న పాలన అద్భుతం


దక్కిలి: ఆముదూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

దక్కిలి : సీఎం వైఎస్ జగనన్న ఐదేళ్ల పాలన అద్భుతమని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ పీ జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వారు గురువారం ఆముదూరు, శివగిరి గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రతి ఇంటికీ వెళ్లి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. మే13వ తేదీని జరగనున్న ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఎం.నారాయణరెడ్డి, ఆముదూరు సర్పంచ్ ఈశ్వరయ్యనాయుడు, బీ రాము, శ్రీరాములు, సుబ్బయ్య, జయప్రకాష్, ఆనందయ్య, శ్రీనివాసులు, వెంకటాద్రి, గోవర్ధన్‌నాయుడు, మాధవరావు, శ్రీహరిరెడ్డి, బీ రమేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నెరవేర్చింది జగనే

కోట: ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నకు దక్కుతుందని, ఆయనకు మరో అవకాశం ఇస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తారని వైఎస్సార్‌సీపీ గూడూరు అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన గురువారం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డితో కలిసి కోట పంచాయతీలోని నార్త్ గిరిజన కాలనీ, దళితవాడ, పల్లగుంట, తూర్పువీధి, కరణాలవీధిలో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను నేరుగా కలుసుకుని కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు పెట్టుకుని ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, తిరుపతి ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. పార్టీ మండల కన్వీనర్ వలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ మొబీన్, ఉపసర్పంచ్ గాది భాస్కర్ పాల్గొన్నారు.


కోటలో ప్రచారం చేస్తున్న రేవంత్ చక్రవర్తి, నేతలు


వెంకటగిరి: 6వ వార్డులో ప్రచారం చేస్తున్న కౌన్సిలర్ మాడా జానకిరామయ్య


నాయుడుపేటలోని దుకాణం వద్ద..


నాయుడుపేట ముస్లిం వీధిలో..

సమన్వయంతో పనిచేయండి


నాయకులతో సమీక్షిస్తున్న ఎంఆర్‌సీ రెడ్డి

గూడూరు రూరల్ : వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ విజయానికి నాయకులందరూ సమన్వయంతో పనిచేయాలని రీజనల్ పరిశీలకులు ఎం.ఆర్.సీ.రెడ్డి సూచించారు. ఆయన గురువారం ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌తో కలిసి గూడూరులోని పార్టీ కార్యాలయంలో నాయకులతో సమీక్షించారు. అభ్యర్థి గెలుపు, ప్రచారం, నాయకుల మధ్య సమన్వయం తదితరాలపై చర్చించారు. బూత్‌ల వారిగా కమిటీలను యాక్టివేట్ చేసే ప్రణాళికలను రూపొందించాలన్నారు. స్వర్ణాంధ్ర కార్పొరేషన్ చైర్ పర్సన్ పొనకా దేవసేనమ్మ, జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చేవూరు విజయమోహన్‌రెడ్డి, గూడూరు శ్రీనివాసులురెడ్డి, కోడూరు మీరారెడ్డి, బత్తిని విజయకుమార్, వైస్ ఎంపీపీ శ్రీనివాసులురెడ్డి, నాసిన నాగులు, జగనన్న సేవా సమితి అధ్యక్షుడు ఊటుకూరు మహేంద్రరెడ్డి, రాఘవరెడ్డి, నారాయణరెడ్డి, బాబురెడ్డి, జనార్దన్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వాకాడు మండల నాయకులు దామోదర్‌రెడ్డి, అజిత్‌రెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి రాపూరమ్మ జాతర



రాపూరు: రాపూరు గ్రామ దేవత రాపూరమ్మ జాతర శుక్రవారం నుంచి మూడురోజులు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఉదయం అభిషేకం, అంకురార్పణ, అమ్మవారి ఆహ్వానం, శనివారం పూలంగి సేవ, అన్నదానం, గంగపెట్టి ఊరేగింపు ఉంటాయని పేర్కొన్నారు. ఆదివారం గ్రామ పొంగళ్లు, గ్రామోత్సవం నిర్వహిస్తామని పేర్కొన్నారు. జాతర సందర్భంగా ఆలయాన్ని విశేషంగా అలంకరించారు.